తొర్రూరు బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

తొర్రూరు బస్టాండ్ ఆదివారం ప్రయాణికులతో కిక్కిరిసింది. పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవు ఇవ్వడంతో కుటుంబ సభ్యులంతా కలిసి గ్రామాలు, నగరాలకు పయనమయ్యారు. ఆర్టీసీ బస్సులు సరిపడ సంఖ్యలో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. *– తొర్రూరు, జనవరి 12*

మెపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, జనవరి 12 : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా దుండి అశోక్, జెట్టి యాకయ్యను ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ప్రకటించారు. ముదిరాజ్ జాతి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. వెంకటరమణ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రమేశ్, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

పండుగ పూట పస్తులేనా?

- వేతనాలు రాక జీపీ కార్మికుల వెతలు
- ఐదు నుంచి పది నెలలుగా పెండింగ్‌లో వేతనాలు
- జిల్లాలో 461 జీపీలు.. 1,803 కార్మికులు

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు (ఫైల్)

డోర్నకల్, జనవరి 12: గ్రామ పంచాయతీ కార్మికులు సంక్రాంతి పండుగ వేళ పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు తాగునీటి సరఫరా, హరితహారం, పారిశుధ్య నిర్వహణ, మొక్కలకు నీళ్లు పోయడం వంటి పనులను జీపీ కార్మికులు చేస్తుంటారు. చాలీచాలని వేతనాలకు పనిచేస్తున్న వీరికి ప్రభుత్వం నెలల తరబడి చెల్లించలేదు. దీంతో ఆ కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది.

జిల్లాలోని 461 గ్రామ పంచాయతీల్లో 1,803 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వారికి సుమారు ఐదు నెలల నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. ఇటీవల ఎంపీడీవో కార్యాలయాలు, కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి, ధర్నాలు, నిరసనలు చేపట్టినా ప్రభుత్వం నుచి స్పందన లేకపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడంతోపాటు పారిశుధ్య కార్మికుల వేతనాలను పెంచింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపిస్తున్నారు. సంక్రాంతి పండుగకు పిండి వంటలు, ఇతర ఖర్చులు ఉండగా, వేతనాలు చెల్లించకపోవడంతో సంబరాలు చేసుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు కోరుతున్నారు.

వెంటనే చెల్లించాలి

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి. వేతనాలు ఇవ్వకుంటే కుటుంబాన్ని ఎలాపోషించుకోవాలి? సంక్రాంతి పండుగ ఎలా చేసుకోవాలి? జిల్లా, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.

– ఎండీ మొయినోద్దీన్, జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు

మా బాధలు అర్థం చేసుకోవాలి

జీపీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. వేతనాలు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. మా బాధలను సర్కారు అర్థం చేసుకోవాలి. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి.

– బండ్ల అప్పిరెడ్డి, జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మృతుడి కుటుంబానికి పరామర్శ

కురవి(సీరోలు), జనవరి 12: సీరోలు మండలం కుమ్మరిబోడు తండాలో బీఆర్ఎస్ నాయకుడు బానోత్ పత్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆదివారం మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. మృతుడి కుమారుడు బానోత్ వీరన్నతోపాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. కురవి మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలాజీ, మాజీ కాంపెల్లి సొసైటీ చైర్మన్ బీకోజీ, సోమోజీ, నరహరి, వెంకన్న, బిచ్చురెడ్డి పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇనుగుర్తి, జనవరి 12: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన కార్మికులకు లేబర్ కార్డులు అందించాలని, 60ఏళ్లు దాటిన కార్మికులకు పింఛన్ అందించాలని కోరారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఆవుల వెంకన్న, ఉప్పలయ్య, జెన్నయ్య, హరీశ్, అమీర్, భిక్షపతి ఉన్నారు.

హోరా హోరీగా కబడ్డీ పోటీలు

కేసముద్రం, జనవరి 12: రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం హోరాహోరీగా కొనసాగుతున్నాయి. అండర్-17 బాలుర విభాగంలో 17జట్లు, బాలికల విభాగంలో 8జట్లు పాల్గొన్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలు, కార్యాలయాలకు సెలవులు ఉండగా, కబడ్డీ పోటీలు చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరిచారు.

కబడ్డీ పోటీల్లో తలపడుతున్న బాలికల జట్లు

స్ఫూర్తి ప్రదాత.. వివేకానంద

- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు
- జిల్లా వ్యాప్తంగా జయంతి కార్యక్రమాలు
- నివాళులు అర్పించిన నాయకులు

మహబూబాబాద్ రూరల్: వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ దంతాలపల్లి, జనవరి 12 : యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మంగళంపల్లి కన్న, జేరిపోతుల వెంకన్న, తేళ్ల శ్రీను పాల్గొన్నారు. స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో తొర్రూరులో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడారు. యువజన సంఘం పూర్వ అధ్యక్షుడు వజినపల్లి అనిల్‌కుమార్, కుర్ర శ్రీనివాస్, గట్టు కమలాకర్, ఇమ్మడి రాంబాబు, తేరాల సోమన్న, బుద్ధ శేఖర్, సంఘ బాధ్యులు కర్నె నాగరాజు, ప్రొద్దుటూరి రుద్రదేవ్, దీకొండ శ్రీనివాస్, బిజ్జాల అమరేందర్, నాయకులు కొలుపుల శంకర్, ధరావత్ జైసింగ్ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కల్వకొలను ప్రవీణ్ రాజు పాల్గొన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి నిర్వహించారు. ఎస్సై రాజు పాల్గొని వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వివేకానంద యూత్ అధ్యక్షుడు చిర్ర సతీశ్, యాకన్న, అర్జున్, నాగన్న, శివకుమార్ పాలొన్నారు.

తొర్రూరు: వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దంతాలపల్లి: చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్సై రాజు

కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్

కురవి, జనవరి 12: మండలంలోని రాజోలులో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కరపత్రాలు, సంబంధిత పోస్టర్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ ఆదివారం నర్సింహులపేట సోషల్ వెల్ఫేర్ గురుకులం ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో ఆరు నుంచి తొమ్మిది తరగతుల్లో ఖాళీల భర్తీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) అలుగునూరు, గౌలిదొడ్డిలలో తొమ్మిదో తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 23వ తేదీన పరీక్ష ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ కురవి మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కురవి ఆలయ చైర్మన్ కోర్నె రవీందర్‌రెడ్డి, వద్దుల సురేందర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, ఎర్ర నాగేశ్వరరావు, దడిగల శరత్, ఉప్పలయ్య, గొల్లపల్లి రజనీకాంత్ పాల్గొన్నారు. కాగా, సీరోలు మండలం కుమ్మరిబోడు తండాకు చెందిన బానోత్ పత్తి అనారోగ్యంతో మృతిచెందగా ప్రభుత్వ విప్ సందర్శించి నివాళులు అర్పించారు. మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, ఆలయ చైర్మన్ కొర్నె రవీందర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, మలిశెట్టి వేణు పాల్గొన్నారు.

బయ్యారం పెద్ద చెరువుకు గోదావరి జలాలు

పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్

మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

బయ్యారం, జనవరి 12: బయ్యారం పెద్దచెరువుకు గోదావరి జలాలు తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సొసైటీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి రామప్ప, అక్కడి నుంచి పాకాల ఏటికి గోదావరి నీరు వస్తుందని తెలిపారు. అక్కడి నుంచి సుమారు 12 నుంచి 15 కిలోమీటర్లు గ్రావిటీ, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని మండలంలోని పందిపంపుల వాగుకు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం పెద్దచెరువు నీటిని లిఫ్టింగ్ ద్వారా తులారాం ప్రాజెక్ట్, కంబాలపల్లి చెరువుకు అనుసంధానం చేస్తే రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉందని, ప్రజా ప్రతినిధుల బృందం క్షేత్రస్థాయి పరిశీలించినట్లు తెలిపారు. ఈనెల 20 తర్వాత ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాంనాయక్, ఇరిగేషన్ చైర్మన్ విజయబాబు, జిల్లా ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ముసలయ్య, ప్రవీణ్‌నాయక్, వెంకటపతి, రాము, సురేశ్ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

గార్ల, జనవరి 12: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గార్ల, బయ్యారం సీఐ భూక్యా రవికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గార్ల, బయ్యారం సీఐ భూక్యా రవికుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం ఎక్కువగా అవసరం ఉంటుందని, అలాంటి సమయంలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డాక్టర్ హనుమంతరావు, ఎస్సై రియాజ్‌పాషా, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, డీవైఎఫ్ నాయకుడు కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవికుమార్

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

గార్ల /నెల్లికుదురు /డోర్నకల్, జనవరి 12: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఐద్వా, డీవైఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎస్సై రియాజ్‌పాషా ముఖ్య అతిథిగా హాజరై ముగ్గుల పోటీలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఐద్వా మండల అధ్యక్షురాలు మల్లెల నాగమణి, కార్యదర్శి అలవాల సత్యవతి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, తాళ్లపల్లి రమ, మౌనిక, లక్ష్మి, సుజాత, పద్మ, నరేశ్, ఉపేందర్, చందు పాల్గొన్నారు.

నెల్లికుదురు: ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

కేఎఫ్ఏ ఆధ్వర్యంలో గ్రామీణ పోటీలు

నెల్లికుదురు మండల కేంద్రంలో కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ (కేఎఫ్ఏ) 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గ్రామీణ పోటీలు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల ఉపేందర్, బెలుకుచీ చంద్రప్రకాశ్ మాట్లాడుతూ అసోసియేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు మండల స్థాయి క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు, మహిళలకు నెల్లికుదురు గ్రామస్థాయిలో ముగ్గుల పోటీలు, పురుషులకు తాడు గుంజుడు, క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు వివరించారు. విజేతలకు సోమవారం బహుమతులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెన్నాకుల వాణీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గార్ల: రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎస్సై రియాజ్ పాషా

డోర్నకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

డోర్నకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఆవరణలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించగా విజేతలకు ఆదివారం డోర్నకల్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ కాలా మౌనికాజైన్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు వక్కంతుల అప్పారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధు, సెక్రటరీ కాలా యశోధర్‌జైన్, ట్రైజరర్ కందు నరేశ్ పాల్గొన్నారు.

డోర్నకల్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్ కాలా మౌనికాజైన్

నెల్లికుదురు: తాడు గుంజుడు ఆటలో పాల్గొన్న యవకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విజేతలను అభినందిస్తున్న కోచ్ సుధాకర్

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇద్దరికి మెడల్స్

డోర్నకల్, జనవరి 12: సూర్యపేట జిల్లా కోదాడలో 11, 12 తేదీల్లో జరిగిన ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు పాల్గొని మెడల్స్ సాధించారు. 71కేజీల జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో వీ.భావన సిల్వర్‌మెడల్, గోల్డ్‌మెడల్ సాధించింది. 73కేజీల బాలుర విభాగంలో రామ్ చరణ్‌కు జూనియర్స్‌లో సిల్వర్‌మెడల్, సీనియర్స్‌లో సిల్వర్‌మెడల్ సాధించాడు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ, కోచ్ మండలోజు సుధాకర్, సీనియర్స్ రాము, బుట్టి అశోక్, రాంభద్రం దేవ్‌సింగ్, లక్ష్మినారాయణ క్రీడాకారులనుక్రీడాకారులను అభినందించారు.

మద్దతు ధర లేకే రైతుల ఆత్మహత్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వర్‌రావు, భిక్షపతి

మహబూబాబాద్ రూరల్, జనవరి 12 : పంటలకు మద్దతు ధర లేకే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వర్‌రావు, మామిడాల భిక్షపతి అన్నారు. ఆదివారం పట్టణంలోని బట్టు అంజయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. వ్యవసాయరంగాన్ని పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని, పంటలకు సరైన ధరలు లేక ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. వ్యవసాయరంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 19న జిల్లా కేంద్రంలో నిర్వహించే అఖిల భారత రైతు కూలీ సంఘం విలీన సభను రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల వెంకన్న, గౌని ఐలయ్య, జడ సత్యనారాయణ, డేవిడ్, వెంకటేశ్వర్లు, యాదగిరి, యాకయ్య, వెంకన్న, నర్సయ్య, లింగన్న, నాగేష్ పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 12: రాష్ట్రంలోని అర్చకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పీఏస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య (టీబీఎస్ఎస్ఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అర్చకులకు అందాల్సిన ధూప దీప నైవేద్యాలు, జీతాలు చెల్లిస్తుందని, జిల్లాల్లో బ్రాహ్మణ భవనాలను నిర్మిస్తుందని హామీ ఇచ్చారు. జిల్లాలో నూతన అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గాన్ని ఎన్నుకోగా ప్రమాణ స్వీకారం చేయించారు. జగన్‌మోహన్ శర్మ, సుధాకర్‌శాస్త్రి, రామేశ్వర్‌రావు, విజయసారథి, కొండపల్లి కేశవరావు, కిరణ్, ప్రభాకర్, శ్రీధర్ పాల్గొన్నారు.

జిల్లాలో నూతనంగా ఎన్నికైన టీబీఎస్ఎస్ఎస్ కమిటీ సభ్యులు

నెల్లికుదురు: శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన 1999-2000 బ్యాచ్ విద్యార్థులు

బయ్యారం: వెంకట్రాంపురం పాఠశాలలో 2004-05 బ్యాచ్ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

నెల్లికుదురు/ కేసముద్రం/ ఇనుగుర్తి/బయ్యారం, జనవరి 12: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు ఆదివారం పలు చోట్ల జరిగాయి. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్‌లో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం స్థానిక అమూల్య గార్డెన్, గీతాంజలి హైస్కూల్‌లో 2009-10లో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం పార్వతమ్మగూడెంలోని ఎంకేఆర్ గార్డెన్‌లో నిర్వహించుకున్నారు. గురువులు వెంకన్న, జయపాల్‌రెడ్డి, జ్యోతి, పద్మ, రేష్మా, ఆదిరెడ్డి, మద్ది వెంకటేశ్వర్లు, మల్యాల నర్సయ్య, బైరు శ్రీనివాస్ పాల్గొన్నారు. కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు పాఠశాలలో కలుసుకున్నారు. గురువులు కొత్త జగన్‌మోహన్‌రెడ్డి, మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, పాశికంటి శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, అనురాధ, పూర్వ విద్యార్థులు హరీశ్, ముఖేశ్, యాకన్న, అశ్విని, స్వప్న, అంజలి, వెంకటేశ్ ఉన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో 2009-10 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో కలుసుకున్నారు. ఉపాధ్యాయులు గంజి వీరేందర్‌రెడ్డి, వేముల శ్రీనివాస్, పప్పుల వెంకన్న, భాస్కరాచారి, రవీందర్, విద్యార్థులు సందీప్‌రెడ్డి, సందీప్, శ్రీశైలం, రవి, కుమార్ పాల్గొన్నారు. బయ్యారం మండలం వెంకట్రాంపురం పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు కలుసుకున్నారు. పూర్వ విద్యార్థులు వినయ్, శ్రీనివాస్, అశోక్, సుధీర్, హేమలత, ఉషా, శ్రీలత, మాధవి, వెంకటేశ్, సురేశ్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి: విజ్ఞాన్ హైస్కూల్ 2009-10 బ్యాచ్ విద్యార్థులు

కేసముద్రం : కల్వల పాఠశాల 2009-10 బ్యాచ్ విద్యార్థులు

యువత జీవితాన్ని నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు

హెల్త్‌అండ్‌ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ యాకన్న

దేవరుప్పుల, జనవరి 12 : డ్రగ్స్, గంజాయి, మద్యం పల్లెలకు వ్యాపించడంతో యువత భవిష్యత్ నాశనమవుతోందని హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న అన్నారు. మండలంలోని సీతారాంపురంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీని ఆదివారం ఏఎస్సై సదానందం జెండా ఊపి ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులతోపాటు గ్రామంలోని యువత, ప్రజాప్రతినిధులు పాల్గొనగా, ర్యాలీ శివాజీ సెంటర్ నుంచి దుర్గమ్మ గుడి వరకు కొనసాగింది. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతలో అవగాహన కల్పించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ట్రస్ట్ ద్వారా సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఏఎస్సై ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉప్పల సురేశ్‌బాబు, బస్వ మల్లేశ్, రెడ్డిరాజుల రమేశ్, బస్వ వెంకన్న, వరికెల రతన్, రాంచందర్, బస్వ రమేశ్, బస్వ వెంకన్న, బత్తుల సత్తయ్య, జహంగీర్, గుంటి అజయ్, స్థానిక హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు యాకూబ్, ఆంజనేయులు, అశోక్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పగిడపల్లి సతీశ్, వైస్ చైర్మన్లు పుప్పాల విష్ణు, హనుమాజీ, కార్యదర్శి పోరండ్ల మహేందర్, బాషిపాక సుధాకర్, పుప్పాల సోమేశ్వర్, దొడ్డి రమేశ్, అనంతుల శివ, పెండెం ఉపేందర్, నల్లగొండ సమ్మయ్య ఉన్నారు.

సీతారాంపురంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ